బీఆర్ఎస్‌లో జోష్..



వైరాలో సభకు హాజరైన జనం



మధిర, వైరా సభలకు హాజరైన సీఎం కేసీఆర్

● పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

వైరా/మధిర: ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర, వైరాలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలను ఎండగట్టడమే కాక పార్టీ అభ్యర్థులు లింగాల కమల్‌రాజ్, మదన్ లాల్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాగా, వైరాలో సభకు వచ్చే వారి వాహనాలను పల్లిపాడు సెంటర్‌లోనే పోలీసులు నిలిపేయడంతో కార్యకర్తలు కాలినడకన రెండు కి.మీ. మేర నడిచి చేరుకున్నారు. అలాగే, ట్రాఫిక్ మళ్లింపులో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సభకు వచ్చే వాహనాలు, రోడ్డుపై వాహనాలను ఒకేసారి వదలడంతో ట్రాఫిక్ జామ్ అయింది.

కాగా, వైరా సభలో ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కలిపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కానీ కేంద్రం రిజర్వేషన్లకు మోకాలడ్డు పెట్టడంతో రిజర్వేషన్లు అమలుకావడం లేదని చెప్పారు. సంక్షేమ పథకాలతో దేశానికే తెలంగాణను తలమానికంగా కేసీఆర్ తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం వైరా నాయకుడు మానవతారాయ్ మాట్లాడారు. జెడ్పీటీసీలు కనకదుర్గ, కవిత, వైరా ఎంపీపీ పావని, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఏఎంసీ చైర్మన్ పసుపులేటి మోహనరావు, నాయకులు బోయినపల్లి కృష్ణమూర్తి, బాణాల వెంకటేశ్వర్లు, వై.చిరంజీవి, పాముల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, లాల్ మహ్మద్, పోట్ల శ్రీను, బానోత్ సురేష్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



వైరా : సభాస్థలికి దూరంగా వాహనాలు ఆపడంతో కాలినడకన వస్తున్న ప్రజలు



వైరా : సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, పక్కన మదన్‌లాల్



వైరా : భారీగా నిలిచిపోయిన వాహనాలు



మధిర : కళాకారుడితో కలిసి నృత్యం చేస్తున్న మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు



వైరా : కళాకారుల ఆటాపాట



మధిర : సీఎం హెలీకాప్టర్ వస్తుండగా జనం కేరింతలు



మధిర : న్యాయం చేయాలంటూ ప్లకార్డులతో కౌలు రైతులు

ఇంటి వద్దకే బ్యాలెట్..



సత్తుపల్లిలో దివ్యాంగురాలితో ఇంటివద్ద ఓటు వేయిస్తున్న ఎన్నికల అధికారులు

సత్తుపల్లి, మధిర, వైరాల్లో హోం పోలింగ్ షురూ

● 701 మంది 80 ఏళ్లు పైబడిన వారు 435 మంది దివ్యాంగులు

● ఒకసారి ఓటేసేందుకు వీలు లేకుంటే మరో అవకాశం



వృద్ధురాలితో..

సత్తుపల్లి: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తొలిఘట్టం ప్రారంభమైంది. దివ్యాంగులు, 80ఏళ్ల పైబడిన వృద్ధులు ఇంటివద్ద నుంచే ఓట్లు వేస్తున్నారు. ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని స్థితిలో ఉన్న 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పించింది. దీనికోసం ఫారం -12 (డీ) ద్వారా ధ్రువీకరణ పత్రాలు జతచేసి రిటర్నింగ్ అధికారికి ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని ఎన్నికల సెక్టోరియల్ అధికారుల బృందం ఇళ్లకు వెళ్లి పరిశీలించి భౌతిక విచారణ చేసి ఎంపిక చేశారు. ఓటర్ల జాబితాలో పేరులేని చాలా మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఇంటి నుంచి ఓటుహక్కును తిరస్కరించారు.

పోలింగ్ ప్రక్రియ షురూ..

ఇంటినుంచి ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎంపికైన ఓటర్ల నుంచి సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ మంగళవారం చేపట్టారు. 80 ఏళ్ల పైబడిన వారు ఈ మూడు నియోజకవర్గాల్లో 701మంది ఉండగా దివ్యాంగులు 435 మంది ఉన్నట్లు గుర్తించారు. ఒకొక్కరికి రెండు సార్లు అవకాశం ఇవ్వనున్నారు. ఒకసారి ఓటు వేసేందుకు వీలు లేనివారికి మరో అవకాశం ఇస్తున్నారు. రెండు సార్లు కూడా ఓటుహక్కును వినియోగించుకోకపోతే ఇక ఆ ఓటు పోయినట్టే అవుతుంది. వీరికి సాధారణ పోలింగ్‌లోనూ ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఉండదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ప్రత్యేక బృందాలతో పోలింగ్..

సెక్టోరియల్, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, వీడియో గ్రాఫర్, బూత్ లెవల్ అధికారి, మైక్రో అబ్జర్వర్లతో కూడిన ప్రత్యేక బృందాలు కేంద్ర పోలీస్ బలగాల పహారాల నడుమ ఇంటి నుంచే ఓటేసే పోలింగ్‌కు అవకాశం కల్పించారు. సెక్టర్ పరిధిలో ఓటర్ ఇంటి నుంచి ఎన్నికల సంఘ నిబంధన ప్రకారం ఓటు వేయిస్తారు. ఓటు వేసేందుకు గానూ ఓటరు వద్ద ఫారం-13 (ఏ) గులాబీ రంగు కవర్స్, అటెస్టేషన్ కోసం ఫారం-13 (బీ) బ్యాలెట్ పేపర్ నీలం రంగు కవర్‌లో వివరాలు పూర్తిచేసి ఆ కవర్లపై బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య రాసి, బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య రాసి కవర్‌ని పసుపు రంగులో పెట్టి సీల్ వేసి బ్యాలెట్ పెట్టెలో వేయిస్తారు.

శిక్షణ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్..

సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాల్లో జరుగుతున్న బీఎల్ఓ శిక్షణ కేంద్రాలలోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందించారు. అక్కడికక్కడే వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేశారు. మూడు నియోజకవర్గాలు కలిపి 900 మంది తొలిరోజు ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్లను బయటకు తీసుకెళ్లేందుకు అనుమతి లేదు.

నియోజకవర్గం	వృద్ధులు	దివ్యాంగులు
సత్తుపల్లి	282	212
వైరా	161	109
మధిర	258	114
మొత్తం	701	435

ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగులు

బోనకల్: మండలంలో వివిధ గ్రామాల్లో దివ్యాంగులు మంగళవారం పోలింగ్ అధికారుల సమక్షంలో ఇంటివద్దనే ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సిబ్బంది నిబంధనలు పాటిస్తూ ఓట్లు వేయించారు. కుటుంబ సభ్యులు ఎవరూ లేకుండా స్వయంగా వారి ఓటును వారే వేసుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. హోం పోలింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్, ఏపీఎం పద్మలత, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న దివ్యాంగురాలు

ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం..



ముదిగొండ: ప్రచారంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క



చింతకానిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

● కాంగ్రెస్‌వి గ్యారంటీ మాటలు, కేసీఆర్‌వి గాలి మాటలు

● ప్రచారంలో భట్టి విక్రమార్క

ముదిగొండ: ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు రేషన్‌కార్డులు అందాయని, భూ సంస్కరణలు తీసుకొచ్చి పేదలకు భూమిని పంపిణీ చేశారన్నారు. వందరోజులు రోజులు ఉపాధి కల్పించి అందరికీ మెరుగైన వైద్యం, పేద ప్రజలందరికీ ఒక నీడను అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను తాను ఇస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో ఏఒక్కటి ప్రజలకు దక్కలేదన్నారు. మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, వనం ప్రదీప్తబాబు, పసుపులేటి దేవేంద్రం, బాణాపురం సర్పంచ్ ఆవుల రమ, నాయకులు వనం ప్రదీప్తచక్రవర్తి, వట్టికూటి వెంకటేశ్వర్లు, కందిమళ్ల వీరబాబు, వాక వెంకటేశ్వరరెడ్డి, అనంతరెడ్డి, రాఘవరెడ్డి, బిక్షం, అన్వేష్, బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

భట్టి సతీమణి, కుమారుడి ప్రచారం...

ఎర్రుపాలెం: మండలంలోని గుంటుపల్లిగోపవరం, భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లో మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ప్రచారం నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, నర్సింహారావు, లక్ష్మణరావు, వెంకటనర్సయ్య, షాబాషా, బాబు, వెంకటకృష్ణారావు, సాయి ఉన్నారు.

చింతకాని: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క తనయుడు సూర్యవిక్రమాదిత్య భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపీ, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున్, కంచం కోటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు నున్నా తాజుద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి మధిర ఎంపీపీ



భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మధిర ఎంపీపీ మెండెం లలిత దంపతులు

మధిర: అధికార పార్టీకి చెందిన మధిర మండల పరిషత్ అధ్యక్షురాలు మెండెం లలిత వెంకన్న దంపతులు మంగళవారం సీఎల్పీ లీడర్, మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి ఎంపీపీ దంపతులు వెళ్లి భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు భట్టి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారం రోజుల్లోనే బీఆర్ఎస్‌కి ఇద్దరు ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీలో చేరటంతో ఆ పార్టీ నేతల్లో గుబులు నెలకొంది. మంగళవారం ఉదయం మధిరలో జరిగిన సీఎం సభలో పాల్గొన్న ఎంపీపీ మెండెం లలిత సీఎం సభ ముగిసిన అనంతరం భట్టి విక్రమార్కను కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకోవటం విశేషం. ఈ సందర్భంగా ఎంపీపీ మెండెం లలిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మల్లు భట్టి విక్రమార్క ఉన్నత స్థానంలో ఉంటారని, తద్వారా అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.

ముదిగొండలో...

ముదిగొండ మండల బీజేపీ అధ్యక్షుడు కొమ్మినేని సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వైరా: వైరా పట్టణానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పువ్వాళ్ల పద్మ, బీఆర్ఎస్ నాయకురాలు తాతా నిర్మల ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జోరందుకున్న నాయకుల ప్రచారాలు

కాంగ్రెస్ నాయకులు..

తల్లాడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిని మట్టా రాగమయి అన్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ప్రభుత్వాన్ని గద్దె దించాలి..

తెలంగాణా రాష్ట్రంలో కమీషన్ల ప్రభుత్వాన్ని గద్దె దించాలనీ కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అన్నారు. తల్లాడ మండలంలో మట్టా రాగమయి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహారాష్ట్ర మాజీ మంత్రి హరీఫ్ నసీం ఖాన్, ఏఐసీసీ పరిశీలకులు హరీఫ్ మహ్మద్ ఖాన్, నాయకులు మానుకొండ రాధా కిషోర్, గుర్రం శ్రీనివాసరావు, రామ్మూర్తి నాయక్, జక్కంపూడి క్రిష్ణమూర్తి, కాపా సుదాకర్, కిటికి కిరణ్, వడ్డే రామారావు, నరసింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మారెళ్ల మల్లికార్జున్, తుమ్మలపల్ల రమేష్, కటికి భారతమ్మ, నున్నా రామక్రిష్ణ, కేతినేని హరీష్, పగడాల లచ్చిరెడ్డి, పైడిపల్లి రవి, దమ్మాలపాటి ప్రకాశం, దీవెల కృష్ణయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి పాల్గొన్నారు.,

కొణిజర్ల: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ కొణిజర్లలో ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సీనియర్ నాయకుడు సూరంపల్లి రామారావు కూరగాయల దుకాణంలో కూరగాయలు తూకం వేసి పక్కనే ఉన్న హోటల్‌లో బజ్జీలు వేసి ఓట్లు అభ్యర్థించారు.

ఏన్కూరు: వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాళోతు రాందాస్ నాయక్‌ను గెలిపించాలని సీపీఐ నాయకులు నల్లమల చక్రవర్తి మండలంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలతో అన్నారు. నాయకులు దొండపాటి రమేష్, జాగర్లమూడి రంజిత్‌కుమార్, అమరనేని వీరభద్రం, తాళ్లూరి అప్పారావు, వెంకటేశ్వర్లు, శివ, నాగేశ్వరరావు, శ్రీను, లెనిన్, పాశం శ్రీనివాసరావు, రేగళ్ల నాగయ్య పాల్గొన్నారు.

సీపీఎం నాయకులు..

చింతకాని: మండలంలోని పలు గ్రామాల్లో మధిర నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానికిరాములు, గడ్డం రమణ, జిల్లపల్లి పుల్లయ్య, దేశబోయిన ఉపేందర్, లింగం కోటేశ్వరరావు, బల్లి చినవీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని తెలంగాణ ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకులు యాదగిరి, డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జీవన్ కోరారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు ఉపేందర్ నాయక్, వంగూరి రాములు, వీరయ్య, సగ్గుర్తి సంజీవరావు, వెంకట్రామయ్య ఉన్నారు.

తల్లాడ: సీపీఎం సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి మాచర్ల భారతి మండలంలోని నూతనకల్‌లో ప్రచారం నిర్వహించారు. నాయుకులు మాదినేని రమేష్, అయినాల రామలింగేశ్వర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వర్‌రావు, నరేష్, కళ్యాణం కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజాపంథా నాయకులు..

కల్లూరు: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా సత్తుపల్లి అభ్యర్థి బీరెల్లి లాజర్‌ను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. వెంకటరెడ్డి, కాటినేని శ్రీనివాసరావు, సీవై పుల్లయ్య, కంకణాల అర్జునరావు, పుల్లారావు, మల్యాద్రి, మంగయ్య, సీతారాములు, కొత్తపల్లి అంబులయ్య, వెంకటేష్, ఆనందరావు, చందర్‌రావు, కృష్ణ, కలకోట అంజనరావు, సీతయ్య, లాజర్, సైదులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ పాలనకు చరమగీతం పాడాలి

ఏన్కూరు: బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని సిపియం జాతీయ నాయకులు మందడపు సాయిబాబా కోరారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మాయ మాటాలు చెప్పి గారడీ చేస్తున్న కేసీఆర్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలోను దేశంలో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నాయకులు డి.నాగేశ్వరరావు, బాణోతు బాలాజీ, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, గుడ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరిక

కల్లూరు రూరల్: మండలంలోని రామకృష్ణపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రామకృష్ణ, శ్రీనివాసరావు, జమలయ్య, వెంకటేశ్వరావు, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమ్మేళనం

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవెల్లి రఘు, రైతుకన్వీనర్ లక్కినేని రఘు, ఏఎంసీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.ఇస్మాయిల్, రామకృష్ణ, కమ్లీ, నర్సింహారావు, పిచ్చిరెడ్డి, బాలస్వామి ఉన్నారు.

మీ సేవకుడిగా పనిచేశా..

● మళ్లీ దీవించండి

● బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి వెంకట వీరయ్య



సత్తుపల్లి: ప్రచారం చేస్తున్న సండ్ర వెంకటవీరయ్య



వేంసూరు: ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథిరెడ్డి


సత్తుపల్లి: పదిహేనేళ్లు సేవకుడిగా పనిచేశానని.. మళ్లీ కారు గుర్తుకు ఓటేసి తనని దీవించాలని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలంలోని పలు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలప్పుడే వచ్చే వాళ్లని గమనించాలని, ప్రతీ ఊరిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించానన్నారు. తాన్ల సొల్యూషన్స్ అధినేత దాసరి ఉదయ్‌కుమార్ రెడ్డి గంగారం, మేడిశెట్టివారిపాలెం, రామగోవిందాపురం గ్రామాల్లో స్వంత నిధులతో రోడ్లు నిర్మించారని వీటి నిర్వహణ ఎన్నికల అనంతరం తిరిగి ఆయనే చేపడతారన్నారు. ఎంపీపీ దొడ్డా హైమావతి, మండపాటి వాసిరెడ్డి, మందలపు ప్రభాకర్, కూసంపూడి రామారావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు పాల్గొన్నారు.

సండ్ర గెలుపునకు సైనికుల్లా పని చేయాలి: ఎంపీ పార్థసారధిరెడ్డి

తల్లాడ/ వేంసూరు: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎంపీ బండి పార్థసారధిరెడ్డి అన్నారు. తల్లాడ, వేంసూరు మండలాల్లోని గ్రామాల్లో ఆయన పర్యటించి అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తాను ఎన్నికల అనంతరం కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో మరో సారి పర్యటించి మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవ్‌రెడ్డి, ఎంపీపీలు దొడ్డా శ్రీనువాసరావు, పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, పాలా వెంకటరెడ్డి, వైరా ఎంఎసీ వైస్ చైర్మన్ డి.భద్రరాజు, మల్లవరం సర్పంచ్ దుగ్గిదేవర సామ్రాజ్యం, నాయకులు శీలం కోటారెడ్డి, డి.వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల రాజశేఖరరెడ్డి, జీవీఆర్, వైస్ ఎంపీపీ దొడ్డ శ్రీలక్ష్మీ వెంకటకృష్ణరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మారోజు సురేష్, గొర్ల శ్రీనివాసరెడ్డి, సీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వితరణ

పెనుబల్లి : మండలకేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన భుక్యా శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందడంతో అభయాలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బాధితకుటుంబానికి క్వింటా బియ్యం వితరణగా అందజేసినట్లు క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎస్‌కె.అబ్దుల్ సలాం తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు పోట్రు వెంకటేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, పొన్నగంటి వినాయక ప్రసాద్, వెలివల మోహన్‌రావు, ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు